www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -119 బుధవారం 10 జూలై 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545



## జస్ట్ అయిదేళ్లు

### ప్రపంచంలోనే పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ప్రధాని మోదీ

- రష్యాలో పర్యటిస్తున్న ప్రధాని మోదీ అక్కడి ఎన్ ఆర్ ఐ లతో సమావేశం
- ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థ తీర్చి దిద్దుతాం
- ఆ పదేళ్లలో ఎన్నో విజయాలు సాధించాం



2లో.



- వివిధ అభివృద్ధి పనులు సీఎం రేవంత్ శంకుస్థాపన
- సీఎం హెూదాలో తొలిసారి పాలమూరు రాక
- పాలమూరు యూనివర్సిటీలో పలు పనులు
- అకాడమిక్ బ్లాక్, గ్యాలరీ నిర్మాణం
- సంతోషం వ్యక్తం చేస్తున్న స్టూడెంట్స్

**రూ 396.09 కోట్లతో అభివృద్ధి పనులకు రేవంత్ శ్రీకారం**

# పాలమూరుకు మహర్దశ



**మహబూబ్‌నగర్ జూలై 09, ప్రజావినికిడి:**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం హెూదాలో తొలిసారి మహబూబ్‌నగర్ జిల్లాలో మంగళవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా రూ. 396.09 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పాలమూరు యూనివర్సిటీలో రూ. 42.40 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు, అలాగే రూ.13.44 కోట్లతో ఎస్టీపీ భవనానికి, అకాడామిక్ బ్లాక్, గ్యాలరీ పనులకు, ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.10కోట్లతో బాలికల హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు..

### దేవరకద్రలో డిగ్రీ కాలేజీ భవనం..

దేవరకద్రలో రూ.6.1కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మహబూబ్ నగర్ రూరల్ లో రూ.3.25 కోట్లతో చేపట్టనున్న కేజీవీబీ భవన నిర్మాణానికి, గండీడ్ లో రూ.6.2 కోట్లతో కేజీవీబీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో రూ.37.87 కోట్లతో సీసీ రోడ్లు, స్టోరేజ్ ట్యాంక్ పనులకు, రూ.276.80 కోట్లతో ఎస్టీపీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీంతో యూనివర్సిటీ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

మిగతా 2లో.



2లో.

# ఫిరాయింపులు ప్రోత్సహిస్తున్నారు

### రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి మరీ కాంగ్రెస్ కండువా కప్పుతున్నాడు: కేటీఆర్

- పార్టీ ఫిరాయింపులకు శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్ అని విమర్శ
- ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని కఠినతరం చేస్తామని గాలికి వదిలేసిందని ఆగ్రహం
- దానం బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ నుంచి ఎంపీగా పోటీ చేశారని వెల్లడి
- అనర్హత వేటు పడేలా చట్టం తెస్తామని వారే ఫిరాయింపులకు పాల్పడుతున్నారు
- ఫిరాయింపులపై రాష్ట్రపతి, స్పీకర్‌ను కలుస్తామన్న కేటీఆర్

# ఏడు నెలలయ్యాయి హామీల అమలేదీ ?

### బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో కిషన్ రెడ్డి



2లో.



## ఈకేవైసీకీ తుది గడువు లేదు

### వంట గ్యాస్ ఈకేవైసీ డెడ్ లైన్ గడువుపై క్లారిటీ ఇచ్చిన కేంద్రమంత్రి

- ఏజెన్సీల వద్ద మాత్రమే ఈకేవైసీ నమోదు చేయాలన్న వాదన పైనా క్లారిటీ
- ఈకేవైసీకీ తుది గడువు లేదన్న కేంద్రమంత్రి హార్దీప్‌సింగ్ పూరి
- ఈకేవైసీ గ్యాస్ ఏజెన్సీల వద్దనే చేసుకోవాలనేమీ లేదని వెల్లడి



## రైతు భరోసాపై కీలక నిర్ణయం దిశగా ప్రభుత్వం అడుగులు!

### ఉమ్మడి జిల్లాల్లో వరుసగా వర్క్ షాప్‌లు ఖమ్మంలో ప్రారంభమై, 23న రంగారెడ్డిలో ముగియనున్న వర్క్ షాప్ లు

**జూలై 09, ప్రజావినికిడి:**
రైతు భరోసాపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. 5 ఎకరాలకు ఇవ్వాలా? లేక 10 ఎకరాలకు ఈ స్కీంను వర్తింప చేయాలా? అనే అంశంపై క్షేత్రస్థాయిలో రైతులు, రైతు సంఘాల అభిప్రాయాలను ప్రభుత్వం తెలుసుకోనుంది. ఇందుకోసం రేపటి నుంచి ఉమ్మడి జిల్లాల్లో వరుసగా వర్క్ షాప్‌లు నిర్వహించనుంది.రైతులతో సమావేశమై వారిచ్చే సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకుంటారు. 10న ఖమ్మం, 11న ఆదిలాబాద్, 12న మహబూబ్‌నగర్, 15న వరంగల్, 16న మెదక్, 18న నిజామాబాద్, 19న కరీంనగర్, 22న నల్గొండ, 23న రంగారెడ్డి జిల్లాల్లో ప్రభుత్వం వర్క్ షాప్‌లు నిర్వహించనుంది. ఈ సమావేశాలకు రైతులు, మేధావులు, రైతు సంఘాలను సమీకరించాలని కలెక్టర్లకు ఆదేశాలు అందాయి.రైతులు, రైతు సంఘాల నుంచి సేకరించిన అభిప్రాయాలను కలెక్టర్లు నివేదిక రూపంలో పంపించాలని ప్రభుత్వం ఆదేశించింది. రైతు భరోసాపై మంత్రి వర్గ ఉపసంఘాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఉపసంఘం చైర్మన్‌గా ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ,సభ్యులుగా మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఉన్నారు. ఆయా జిల్లాల్లో అభిప్రాయ సేకరణలో జిల్లా మంత్రులతో పాటు, ఇంఛార్జ్ మంత్రులు కూడా పాల్గొననున్నారు.



## తెలంగాణ డీజీపీగా జితేందర్!

**జూలై 09, ప్రజావినికిడి:**
తెలంగాణ డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి జితేందర్ నియామకం దాదాపు ఖరారైనట్లు సమాచారం. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.
ఈరోజు ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ కానున్నట్లు ప్రభుత్వ వర్గాల సమాచారం. వాస్తవానికి మంగళవారమే ఉత్తర్వులు వెలువడాల్సి ఉన్నా.. సీఎం మహబూబ్‌నగర్ జిల్లా పర్యటన కారణంగా వాయిదా పడినట్లు తెలిసింది. ఈ ఉత్తర్వులు వెలువడితే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం నియమించిన తొలి డీజీపీ జితేందర్ కానున్నారు.

# జస్ట్ అయిదేళ్లు

## ప్రపంచంలోనే పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ప్రధాని మోదీ



మాస్కో: **జూలై 09, ప్రజావినికిడి:**
రాబోయే ఈ ఐదేళ్ల పదవీకాలంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారుస్తామని ప్రధాని మోదీ అన్నారు. ఇటీవలే మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశానని, మూడు రెట్ల వేగంతో పని చేయాలని నిర్ణయించుకున్నానని అన్నారు. రష్యా పర్యటనలో ఉన్న ప్రధానిరాజధాని మాస్కోలో ప్రవాస భారతీయుల ను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇక్కడికి తాను ఒక్కడినే రాలేదని, 140 కోట్ల మంది ప్రేమను వెంట తీసుకొని వచ్చానని వ్యాఖ్యానించారు. అలాగే భారత్ సాధించిన విజయాలను ప్రపంచం గుర్తిస్తోందన్నారు.. భారత్ జీ-20 సదస్సును విజయవంతంగా నిర్వహించిందని.. డిజిటల్ పేమెంట్లలో సరికొత్త రికార్డ్‌లను సృష్టించామన్నారు. దేశం మారుతోందని ప్రపంచం మొత్తం మనదేశాన్ని గుర్తిస్తోందన్నారు.ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జీని నిర్మించాం.. పదేళ్లలో ముప్ఫై వేల కిలోమీటర్ల రైల్వే లైన్ల ఎలక్ట్రిఫికేషన్లు చేశాం .. పదేళ్లలో ఎయిర్ పోర్ట్‌ల సంఖ్యను రెట్టింపు చేస్తామని ప్రకటించారు. గత పదేళ్లలో జరిగిన అభివృద్ధి ట్రైలర్ మాత్రమే .. అసలు అభివృద్ధి ముందు ముందు ఉంటుందన్నారు. దేశాభివృద్ధిలో 140 కోట్ల భారతీయుల కృషి ఉందని.. సవాలు..సవాళ్లు నా డీఎన్ఏలో ఉన్నాయి. గత పదేళ్లలో దేశంలో జరిగిన అభివృద్ధిపై ప్రపంచమే ఆశ్చర్యపోయిందని గుర్తు చేశారు. ప్రపంచ ఆర్థిక వృద్ధికి భారత్ 15 శాతం సహకరిస్తోందన్న మోదీ.. 2014కి ముందు అంధకారంలో ఉందన్నారు. "ఇటీవల టీమ్ఇండియా టీ20 వరల్డ్ కప్ గెలిచిన సందర్భాన్ని మీరు ఇక్కడ సెలబ్రేట్ చేసుకొని ఉంటారు. గెలుపు కోసం వారు పడిన ఆరాటం.. అందుకు సాగించిన ప్రయాణమే వారి విజయం వెనుక ఉన్న అసలు కథ. ఈ రోజుల్లో యువత చివరి క్షణం (చివరి బంతి) వరకు ఓటమిని అంగీకరించడం లేదు. అలా ముందుకుసాగే వారినే విజయం వరిస్తుంది" అని రోహిత్ సేనను ప్రధాని కొనియాడారు. అలాగే మన ఇరు దేశాల సంబంధాలు బలోపేతం కావడంతో సినిమాలది కీలక పాత్ర అని చెప్పారు. ఈ సందర్భంగా అలనాటి ప్రముఖ నటులు రాజ్‌కపూర్, మిథున్ చక్రవర్తి ప్రస్తావన తీసుకొచ్చారు. వారి సినిమాలు రష్యాలో ప్రజాదరణ పొందాయని చెప్పారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం వేళ.. భారత విద్యార్థులు చిక్కుకుపోతే, వారిని కాపాడటంలో పుతిన్ సహకరించారని మోదీ గుర్తుచేశారు. ఈసందర్భంగా ఆయనతో పాటు రష్యా ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. "భారత్-రష్యా నమ్మకమైన మిత్రులు. పరస్పర విశ్వాసం, గౌరవం ఆధారంగా ఈ స్నేహం కొనసాగుతోంది. రష్యాలో చలికాలంలో ఉష్ణోగ్రతలు ఎంత మైనస్‌లోకి పడిపోయినా సరే.. మన రెండు దేశాల మధ్య బంధం ఎప్పుడూ ప్లస్‌లోనే ఉంటుంది. అది మన స్నేహాన్ని ఆహ్లాదంగా ఉంచుతుంది. ఇప్పటివరకు నేను ఆరుసార్లు రష్యాలో పర్యటించాను. పుతిన్‌తో 17 సార్లు భేటీ అయ్యాను" అని తెలిపారు.ప్రతి భారతీయుడు దేశాన్ని మార్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాడు. భారతదేశ విజయాల గురించి ఎన్నారైలు గర్వంగా మాట్లాడుతున్నారని.. ఈ రోజు భారత్ చంద్రుని భాగంలోకి చంద్రయాన్ పంపింది. మరే ఇతర దేశం ఆ స్థాయికి చేరుకోలేదని గుర్తు చేశారు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను భారత్ కలిగి ఉందన్నారు. భారత్‌ను మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ప్రకటించారు.ప్రధానిగా మూడో సారి బాధ్యతలు చేపట్టిన మోదీ తొలిసారి రష్యాలో పర్యటిస్తున్నారు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య పలు అంశాలపై చర్చలు జరగనున్నారు, ఫైటర్ జెట్ %ూఖ%-57పై ఒప్పందం. భారతదేశంలో యాంటీ ట్యాంక్ షెల్స్‌ను తయారీ పరిశ్రమకు సంబంధించి ఒప్పందం చేసుకునే అవకాశం ఉంది.

# తాళాలు వేసిన ఇల్లే వారి టార్గెట్..

- ధనవంతుల ఇళ్లను ఎంచుకొని చోరీలకు పాల్పడుతున్న నేపాలీలు..
- నిందితుల నుండి 13.5 తులాల బంగారం,25000 వేలు స్వాధీనం..
- వివరాలు వెల్లడించిన షాద్ నగర్ సిఐ విజయ్ కుమార్..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసుకొని నేపాల్ కు చెందిన ఓ దొంగల ముఠా చోరీలకు పాల్పడుతున్నారు. మంగళవారం సాయంత్రం షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో పోలీసులు ప్రెస్ నోట్ ను రిలీజ్ చేశారు.సీఐ విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని శివారు కాలనీలో నేపాల్ కు చెందిన ఓ దొంగల ముఠా చోరీలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.ధనవంతుల ఇళ్లను ఎంపిక చేసుకొని వారి ఇళ్లల్లో పనులు చేసుకుంటూ యజమానులకు నమ్మకం కలిగిస్తారు. యజమానుల కదలికలను గమనిస్తూ దొంగతనాలను చేసేందుకు ప్రయత్నాలు చేస్తూ నేపాల్ నుండి వారి మూట సభ్యులను రప్పిస్తుంటారు.దాంతో తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసుకొని చోరీలకు పాల్పడుతున్నారు. ఇందులో భాగంగానే మున్సిపాలిటీ పరిధిలోని గాదం రమేష్ అనే వ్యక్తి అయ్యప్ప కాలనీలో నివాసముంటున్నాడు. జూన్ 30వ తేదీ ఉదయం 8 గంటల సమయంలో తన కుటుంబ సభ్యులతో కలిసి కర్నూల్ వెళ్లారు. తరువాత రాత్రి 10 గంటలకు హైదరాబాద్ వెళ్లి వచ్చి చూసేసరికి ఇంటికి వేసిన తాళం పగలగొట్టడంతో పాటు ఇంటి లాకప్ లో ఉన్న 9 తులాల బంగారం రెండు లక్షల నగదును గుర్తుతెలియని దొంగలు దొంగిలించినట్లు షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో బాధితుడు ఫిర్యాదు చేశాడు.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయగా దర్యాప్తు చేయగా నేపాల్ కు చెందిన ప్రసన్న అనే మహిళతోపాటు మరి కొంతమంది నేపాల్ దేశానికి




చెందిన వ్యక్తులు ఈ చోరీకి పాల్పడినట్లు సిఐ విజయ్ కుమార్ తెలిపారు.వీరిని విచారించగా ఏడాది కాలంలో రెండు దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు నిందితుల నుండి రెండు వేరువేరు కేసుల్లో 13.5 తులాల బంగారం,25 వేల నగదును నిందితురాలు నుండి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను సీసీ కెమెరాలు ఆధారంగానే పట్టుకొని విచారిస్తే అసలు విషయాలు బయటకు వచ్చినట్లు తెలిపారు.శంషాబాద్ డిసిపి రాజేష్, అడిషనల్ డీసీపీ రాజ్ కుమార్,సైబరాబాద్ క్రైమ్ డిసిపి నరసింహ, అడిషనల్ డిసిపి నరసింహారెడ్డి, సిసిఎస్ ఏసిపి శశాంక్ రెడ్డి, షాద్ నగర్ ఏసిపి రంగస్వామిల పర్యవేక్షణలో షాద్ నగర్ సీఐ విజయ్ కుమార్,సిసిఎస్ శంషాబాద్ సిఐ పవన్, ఎస్సై అవినాష్, సిసిఎస్ సిబ్బంది సత్యనారాయణ రెడ్డి, మహేందర్,కుమార్, సంజీవ్ ఆధ్వర్యంలో కేసు విచారణ అధికారిగా డిఐ కె.రామిరెడ్డి పిసి మోహన్,కర్ణాకర్, యాదగిరి,జాకీర్, రాజు,రఫీలు దొంగతనం కేసును చేదించడంలో కీలకపాత్ర పోషించినట్లు తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలకించండి..!

- లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు కేటాయించండి..
- పాలమూరు జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి స్పష్టం చేయాలి..
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..
- లక్ష్మీదేవి పల్లి సాగునీటి విషయంలో "ఎమ్మెల్యే శంకర్" ముఖ్యమంత్రిని అడగాలి..
- షాద్ నగర్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయండి..
- మీడియా ముఖంగా ఎమ్మెల్యే శంకర్ కు వినతి..




ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ గత పదేళ్లుగా లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం పై అనుమానాలు కొమ్ముకున్నాయని గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ పనులను కావాలని మూలకు పడేసిందని..ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఈ వ్యవహారంలో వారు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే రిజర్వాయర్ నిర్మాణం కోసం నిధులు ప్రకటించాలని షాద్ నగర్ బిజెపి సీనియర్ నేత,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మీడియా ముఖంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఇది బహిరంగ లేఖగా భావించి మంగళవారం రోజు జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సాగునీటి విషయంలో స్పష్టత తెలియజేయాలని కోరారు.జిల్లా పర్యటనలు లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం పై స్పష్టమైన ప్రకటన చేసి దానికి సంబంధించి నిధులను కేటాయించే విధంగా చూడాలని ఎమ్మెల్యే శంకర్ కు సూచించారు. లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు విషయంలో అవసరమైతే అఖిలపక్ష నాయకులను ముఖ్యమంత్రి వద్దకు తీసుకువెళ్లాలని తాము కూడా రావడానికి సిద్ధమేనని అన్నారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పాలమూరు ఎత్తిపోతల రివ్యూ మీటింగ్ లో ప్రాజెక్టులో భాగంగా అరు రిజార్వాయర్లు ఉండగా కేవలం ఐదు రిజర్వాయర్ల పనులు రివ్యూ చేసి ఆరవ రిజర్వాయర్ అయిన లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ఊసే ఎత్తలేదని,ఇంతకు లక్ష్మీ దేవిపల్లి రిజర్వాయర్ ఉన్నట్లా లేనట్లా అని నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. జడ్చర్ల వరకు వచ్చిన పనులు అక్కడికే నిలిచిపోయాయని ముందుకు సాగే పరిస్థితి కనిపించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వ స్పష్టమైన వైఖరి తెలియజేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మీడియా ప్రకటన ద్వారా కోరారు.

# ఫిరాయింపులు ప్రోత్సహిస్తున్నారు

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి మరీ కాంగ్రెస్ కండువాలు కప్పుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పార్టీ ఫిరాయింపులపై మాజీ మంత్రి హరీశ్ రావు, ఎంపీలు సురేశ్ రెడ్డి, దీవకొండ దామోదర్ రావు, వద్దిరాజు రవిచంద్రతో కలిసి కేటీఆర్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. పార్టీ ఫిరాయింపులకు శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్ అన్నారు. ఫిరాయింపుల నిరోధక చట్టం మరింత కఠినతరం చేస్తామన్న కాంగ్రెస్ దానిని గాలికి వదిలేసి ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని విమర్శించారు.
ఆయారాం... గయారాం సంస్కృతికి శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. 2014 కంటే ముందు ఉమ్మడి ఏపీలో పలుమార్లు ఫిరాయింపులను ప్రోత్సహించిందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ రెండూ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని తాము పార్లమెంటులో ప్రస్తావిస్తామన్నారు. బీజేపీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తోందని ఆరోపిస్తోన్న రాహుల్ గాంధీ తెలంగాణలో మాత్రం తమ ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే దానం నాగేందర్ ఏకంగా లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఆటోమేటిక్‌గా అనర్హత వేటు వేసేలా పదో షెడ్యూల్‌కు సవరణలు చేస్తామని కాంగ్రెస్ న్యాయ పత్రలో హామీ ఇచ్చి తెలంగాణలో ఫిరాయింపుల ప్రోత్సహిస్తోందన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని నెరవేర్చలేదన్నారు. 2 లక్షల ఉద్యోగాలు, రుణమాఫీ హామీలు కూడా నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను మర్చిపోయి ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలను చేర్చుకుందని ఎద్దేవా చేశారు.పార్టీ ఫిరాయింపులపై అవసరమైతే రాష్ట్రపతిని, లోక్ సభ స్పీకర్‌ను కలుస్తామన్నారు. సుప్రీంకోర్టులో కేసు వేస్తామన్నారు. రాజ్యాంగ రక్షకుడిగా రాహుల్ గాంధీ ఆస్కార్ అవార్డు స్థాయిలో నటిస్తున్నారని... ఆచరణలో రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఒక్కో బీఆర్ఎస్ ఎమ్మెల్యేను కొనడానికి ఎంత ఖర్చు పెడుతున్నారని అంటూ మండిపడ్డారు.

# పాలుమూరుకు మహర్దశ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మహబూబ్ నగర్ కలెక్టరేట్ ఆలయంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.అనంతరం, జిల్లా అభివృద్ధిపై కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. పాలమూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యంపై సమీక్షించనున్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, చిన్నారెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉమ్మడి జిల్లాకు చెందిన ఐదుగురు కలెక్టర్లు, ఇతర అధికారులు సీఎం సమీక్షలో పాల్గొన్నారు.అనంతరం, జిల్లా అభివృద్ధిపై కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. పాలమూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యంపై సమీక్షించనున్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, చిన్నారెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉమ్మడి జిల్లాకు చెందిన ఐదుగురు కలెక్టర్లు, ఇతర అధికారులు సీఎం సమీక్షలో పాల్గొన్నారు.ధ

# ఏడు నెలలయ్యాయి హామీల అమలేదీ ?

**జూలై 09 ప్రజావినికిడి,(హైదరాబాద్):**
అధికారంలోకి వచ్చాక మహిళలకు ప్రతి నెల రూ.2,500 ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని, ఈ లెక్కన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి మహిళకు రూ.20 వేలు బాకీ పడ్డారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేని ఎన్నో హామీలు ఇచ్చిందని విమర్శించారు. వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ ఎప్పటి నుంచి ఇస్తారో చెప్పాలని నిలదీశారు.కల్యాణలక్ష్మి కింద రూ.1 లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని కూడా చెప్పారని... కానీ ఇంతవరకు ఇచ్చింది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి... బస్సులను తగ్గించారని ఆరోపించారు. తెలంగాణలో మహిళలకు ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదని... అందుకే వారి తరఫున ప్రశ్నించే బాధ్యతను తాము తీసుకున్నామన్నారు. హామీల అమలు కోసం ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెస్తామని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను పక్కన పెట్టేసిందని విమర్శించారు.తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్ విధించి... రాహుల్ గాంధీ పర్యటనల కోసం ఆ పన్నులు ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన హామీలను ఎప్పటి నుంచి అమలు చేస్తారో చెప్పాలన్నారు. అసలు పథకాల పేరుతో తెస్తోన్న అప్పులను ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు. మహిళలపై ముఖ్యమంత్రికి ఏమాత్రం గౌరవం ఉన్నా బెల్ట్ దుకాణాలు మూసేయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం ఏర్పడి పదేళ్లైనా కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని గుర్తు చేశారు. దీంతో మహిళలు గ్యాస్ కనెక్షన్లు తీసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇస్తే ప్రభుత్వానికి వచ్చే నష్టమేమిటని ప్రశ్నించారు. తెల్ల రేషన్ కార్డు వున్న ప్రతి ఒక్కరికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వమే బియ్యం ఇస్తోందన్నారు.

# జేఎన్టీయూలో చట్నీలో ఎలుక ఘటన...

## మంత్రి దామోదర రాజనర్సింహ తీవ్ర ఆగ్రహం



సంగారెడ్డి **జూలై 09, ప్రజావినికిడి:** జిల్లాలోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కాలేజీ హాస్టల్‌లో చట్నీలో ఎలుక రావడంపై మంత్రి దామోదర రాజనర్సింహ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని చౌటకూరు మండలం సుల్తాన్‌పూర్‌లో ఈ కాలేజీ ఉంది. ఈ ఘటనకు సంబంధించి తక్షణమే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సంగారెడ్డి అదనపు కలెక్టర్, ఆర్డీవో, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.తెలంగాణవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు హాస్టళు, క్యాంటీన్లలో తనిఖీలు చేయాలన్నారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆహార పదార్థాలను తయారు చేసే నిర్వాహకులు ఎఫ్ఎస్ఎస్ఏఐ (%ఖీూూ×%) లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. నాణ్యమైన ఆహారం ఉండేలా... ఫుడ్ సేఫ్టీ అధికారులు నిత్యం హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, క్యాంటీన్లు, ఆహార పదార్థాలు తయారు చేసే నిర్వాహకులపై నిఘా ఉంచాలని ఆదేశించారు.వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ మాధురి జేఎన్టీయూ క్యాంపస్‌లోని వంట గదిని పరిశీలించారు. వంటగది అపరిశుభ్రంగా కనిపించడంతో ప్రిన్సిపల్, సిబ్బంది, కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మెస్ కాంట్రాక్టర్‌ను మార్చాలని ఆదేశించారు. విద్యార్థులను కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని వడ్డించాలని సూచించారు.

# కార్మికుల హక్కులను కాపాడేది ఏఐటీయూసీ మాత్రమే

## రాష్ట్ర అధ్యక్షులు యూసఫ్...

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
పొట్లూరి నాగేశ్వర రావు భవన్ ఏఐటీయూసీ కార్యాలయంలో మంగళవారం జిల్లా సమితి సమావేశం జిల్లా అధ్యక్షులు స్వామిఅధ్యక్షతనజరిగింది.సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి.యూసఫ్ , మున్సిపల్ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యేసురత్నం,సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ లు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాపాడేది ఏఐటీయూసీ మాత్రమే అని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత మనదే,నేడు భవన నిర్మాణ రంగం లో కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కార మార్గాలను అన్వేషిస్తు,పారిశ్రామిక రంగంలోని కార్మికులకు అండగా వుండాలని రానున్న రోజుల్లో మన ఉద్యమాలను ఉదృత పర్చాలని తద్వారా



కార్మికలోకానికి మనం అండగా నిలుస్తామనితెలిపారు. యేసురత్నం మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు నూతన జీవో ప్రకారం 25000రూపాయలు జీతం ఇవ్వాలని,నైట్ డ్యూటీలు మహిళా కార్మికులకు వేయొద్దని,అందుకు ఎల్లవేళలా ఏఐటీయూసీ కార్మికులకు అండగా వుంటుందని తెలిపారు.ఉమా మహేష్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఆటో కార్మికులకు 15000 ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని,నేడు ఎంతో మంది నిరుద్యోగులు అప్పో సొప్పో చేసి ఫైనాన్స్ తీసుకొని కార్ కొని తమ కుటుంబాన్ని




పోషించుకుంటున్న క్యాబ్ డ్రైవర్లకు కూడా రేషన్ కార్డులు మంజూరు చేయాలని,భవన నిర్మాణ కార్మికులకు ఉన్నట్టే క్యాబ్ డ్రైవర్లకు కూడా లేబర్ కమిషన్ నుండి కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కౌన్సిల్ సమావేశంలో జిల్లా సమితి కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు మున్సిపల్ రంగం జిల్లా అధ్యక్షులు రాములు,గౌరవ అధ్యక్షులు రవి చందర్,హరినాథ్ రావు,మహేందర్,ఆటో యునియన్ నాయకులు రమేష్, మహేందర్, శ్రీనివాసులు,తులసి,వెంకటరమణ,శంకర్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




# యూపీహెచ్ సి ను మార్చవద్దు..

## :సురేష్ రెడ్డి..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి సూరారం రాజీవ్ గృహ కల్ప లో గల యూపీహెచ్ సి ను వేరే ప్రాంతానికి మార్చకుండ చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కి వినతిపత్రం అందించిన యూపీహెచ్ సి సిబ్బంది ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు.ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ, యూపీహెచ్ సి సెంటర్ ను మార్చకుండా తనవంతు సహకారం చేస్తానని అన్నారు. వెంటనే జిల్లా ఆరోగ్య శాఖ అధికారికి ఫోన్ లో మాట్లాడి యూపీహెచ్ సి ని మార్పు చేయకూడదని విన్నవించగా సానుకూలంగా స్పందించి దీనిపై తర్వాతనే నిర్ణయం తీసుకొంటామని తెలిపారు.ఏ సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని,ఎల్లపుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# కాలనీలలో కరెంట్ సమస్యను పరిష్కరించాలని కొలన్ హన్మంత్ రెడ్డికి వినతి పత్రం..



ప్రజవినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ అలాగే శంబీపూర్ గ్రామం కె.వి ఆర్,స్ప్రింగ్ వుడ్స్, ప్రణీత్ నతురల్ బౌంటీ మరియు ల్యక్ రిడ్జ్ కాలనీలో తీవ్రమైన 3 –ఫేస్ కరెంటు ఇబ్బంది ఉండటం వలన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని కలిసి సమస్య పై వినతిపత్రం ఇచ్చారు. హన్మంత్ రెడ్డి స్పందించి వీలైనంత త్వరగా అధికారులతో మాట్లాడి శంబీపూర్ లో సబ్స్ స్టేషన్ ఏర్పాటు చేపిస్తాని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు,స్మశాన వాటికలు,భూ కబ్జాలపై సమగ్ర విచారణ చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు..

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డి.విజేందర్ రెడ్డి ని మంగళవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలోని కుత్బుల్లాపూర్, మూసాపేట్




మండలాల పరిధిలోని మూసాపేట్, గాజులరామారం గ్రామాల సరిహద్దుల్లో ఉన్న సర్వే నంబర్ 348/1 గల పరికి చెరువును అలాగే హిందూ,ముస్లిం స్మశాన వాటికలు దురాక్రమణలకు గురికాకుండా కాపాడాలని,ఇట్టి భూకబ్జా లపై సమగ్ర దర్యాప్తు చేసి, భూకబ్జాదారుల పై చర్యలు తీసుకోవాల్సిందిగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి ని కోరారు. దానికి అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మాజీ మున్సిల్ వైస్ చైర్మన్ లక్ష్మా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఓరుగంటి క్రిష్ణా గౌడ్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# అంబర్ పేటలో ఎమ్మెల్యే పాదయాత్ర..

ప్రజావినికిడి,(అంబర్ పేట్):
అంబర్ పెట్ డివిజన్ రఘునాథ్ నగర్ బస్తీలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి పాదయాత్ర చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘునాథ్ నగర్ లో ఉన్న సమస్యలు సిసి రోడ్డు, ప్రధానంగా చర్చించి ఎక్కడెక్కడ ప్యాచ్ వర్క్ అవసరం



ఉంటుందో అక్కడ పని పూర్తి చేసి,నూతన రోడ్డు ఎస్టిమేషన్ వర్క్స్ కూడా చేయాలని అధికారులకు తెలిపారు. పొల్యూషన్ వాటర్ వస్తుండడంతో సంబంధిత అధికారులను పిలిపించి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని, స్వచ్ఛమైన మంచినీరు ప్రతి రోజూ ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వాటర్ వర్క్స్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించాలని, అవసరమైన చోట నూతన డ్రైనేజీ లైన్లు వేయాలని అధికారులకు తెలిపారు.అలాగే వీధి దీపాలను పరిశీలించి ఎక్కడెక్కడ మరమ్మతులు అవసరమో అక్కడ మరమ్మతులు చేయించి,వీధి దీపాలు లేనిచోట కొత్త వాటిని బిగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది,బిఆర్ఎస్ పార్టీ అంబర్ పెట్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జాఫర్,పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు,స్థానిక బస్తీ ప్రజలు స్థానిక బస్తీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చర్ల ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న కొలన్ శ్రీనివాస్ రెడ్డి దంపతులు



ప్రజవినికిడి,(కుత్బుల్లాపూర్):
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి దంపతులు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 29 డివిజన్ లోని పురాతన దేవాలయం చర్ల ఎల్లమ్మ తల్లి వారి ఆలయాన్ని దర్శించుకుని అమ్మవారికి వడి బియ్యం.. అనంతరం బోనం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దైవచింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని, ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ తప్పక ఉండాలని అమ్మవారిని వేడుకుంటున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేష్ యాదవ్ నాగరాజు యాదవ్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.






ఇస్కాన్ ఆద్వర్యంలో జగన్నాథ రథయాత్ర లో.. పాల్గొన్న వేలాది భక్తులు...

ప్రజావినికిడి, (హైదరాబాద్)

# జూ కీపర్‌పై సింహం దాడి..

## ఆ తరువాత ఏం జరిగిందంటే..

ప్రజావినికిడి,(హైదరాబాద్):
హైదరాబాద్ జూ పార్క్‌లో ఎనిమిల్ కీపర్‌పై సింహం దాడి చేసింది. ఈ దాడిలో కీపర్ తీవ్రంగా గాయపడ్డాడు.అతన్ని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌లోని నెహ్రూ జులాజికల్ పార్క్‌లో ఉడంగడ్డకు చెందిన




హుస్సేన్(40) ఎనిమల్ కీపర్‌గా పని చేస్తున్నాడు. ఎప్పటిలాగే..హుస్సేన్ సమ్మర్ హౌస్‌లో ఉన్న సింహాలు ఉండే ఎన్‌క్లోజర్ వద్దకు వెళ్లాడు.ఆడ సింహం (శిరీష) ఉన్న ఎన్ క్లోజర్ వద్దకు వెళ్లాడు. ఆ సింహాన్ని పక్కనున్న మరో ఎన్‌క్లోజర్‌లోకి పంపించాడు. అయితే, ఆ ఎన్ క్లోజర్‌ను లాక్ చేయడం మర్చిపోయిన హుస్సేన్..తన పనిలో తాను నిమగ్నమైపోయాడు. ఇంతలో పక్కనున్న ఎన్ క్లోజర్ నుంచి సింహం అతనివైపు దూసుకొచ్చింది. అతనిపై దాడి చేసింది. సింహం పంజా దెబ్బకు హుస్సేన్ కొంత దూరంలో పడిపోయాడు.భయపడిపోయిన హుస్సేన్ ఎన్ క్లోజర్ గేట్ బోల్ట్ పెట్టకుండా బయటికి పరుగులు తీశాడు. దీంతో ఆ ఆడ సింహం కూడా ఎన్ క్లోజర్ నుంచి బయటికి వచ్చింది.సమాచారం అందుకున్న జూ అధికారులు,వెటర్నరీ అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే రంగంలోకి దిగిన వెటర్నరీ సిబ్బంది..డాట్ పద్దతి ద్వారా ఆడ సింహం శిరీషకు మత్తు ఇంజెక్షన్ ఇచ్చారు.అనంతరం ఆ సింహాన్ని ఎన్ క్లోజర్‌లోకి వదిలేశారు. గాయపడిన ఎనిమల్ కీపర్ హుస్సేన్‌ను చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. హుస్సేన్ చేతులకు గాయాలు అయ్యాయి. ఇదిలాఉంటే.. జూ పార్క్‌లోనే పని చేస్తున్న అసిస్టెంట్ ఎనిమల్ కీపర్ ఫర్మాన్ ఇటీవల పాము కాటుకు గురయ్యారు. అతను కూడా ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే,ఇతని పరిస్థితి రోజు రోజుకు క్షీణిస్తోందని వైద్యులు చెబుతున్నారు.

# నియోజకవర్గంలో నీటి ఎద్దడి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలి

## వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన 125 – గాజులరామారం డివిజన్ లాల్ సాహెబ్ గూడ, డి. పోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు చెందిన ప్రజలు హ్యాట్రిక్ ఎమ్మెల్యే



కె.పి.వివేకానంద్ ని కలిసి త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని లాల్ సాహెబ్ గూడలో మునుపెన్నడూ లేనివిధంగా నీటి సరఫరా వారానికి ఒకసారి జరుగుతుందని, అదేవిధంగా డి.పోచంపల్లిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు నీటి కనెక్షన్ లు అందించి నియోజకవర్గంలో నీటి సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా యుద్ధప్రాతిపాదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# టి20 వరల్డ్ కప్ విజేతకు అంబర్పేట్ వాకర్స్ అసోసియేషన్ అభినందన...

## ఇదే స్ఫూర్తి నిరంతరం కొనసాగాలి...: ఉప్పు సత్యనారాయణ...



ప్రజావినికిడి,(అంబర్ పేట):
జూలై 9,ఉప్పు సత్యనారాయణ ఇటీవల టి20 క్రికెట్ ఛాంపియన్ గా నిలిచిన భారత టీమ్ కు అంబర్పేట్ వాకర్స్ అసోసియేషన్ అభినందనలు తెలిపింది.అదేవిధంగా ఇండియన్ క్రికెట్ టీం సభ్యుడు హైదరాబాద్ వాసి సిరాజ్ కు కూడా అసోసియేషన్ ప్రత్యేక అభినందనలు తెలిపింది.అంబర్పేట్ సిపిఎం గ్రౌండ్ లో ఈ మేరకు అసోసియేషన్ అభినందనలు తెలిపింది.ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సీనియర్ మెంబర్ ఉప్పు సత్యనారాయణ మరియు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ,17 సంవత్సరముల తర్వాత టి20 వరల్డ్ కప్ లో ప్రపంచ ఛాంపియన్ గా నిలిచిన ఇండియన్ టీంకు అభినందనలు తెలిపారు.టి20 టీంకు స్ఫూర్తి దాయకమైన కెప్టెన్ రోహిత్ అని అభినందించారు.టి20 ఫైనల్ లో సౌత్ ఆఫ్రికా పై అనిర్విచనియమైన అద్భుతమైన క్యాచ్ పట్టి కీలక దశలో గెలుపు అంచులకు తీసుకువెళ్లిన స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ కు,ఫైనల్ మ్యాచ్ లో అద్భుతమైన బ్యాటింగ్ చేసిన కోహ్లీకి,చివరి ఓవర్ లో అద్భుతమైన బౌలింగ్ చేసిన పాండ్యాను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా టి20 భారత టీం సభ్యులందరికీ, ముఖ్యంగా స్ఫూర్తిదాయకమైన కోచింగ్ బాధ్యతలు నిర్వర్తించిన రాహుల్ ద్రావిడ్ కు అభినందనలు తెలిపారు. అంతేకాకుండా టి20 వరల్డ్ కప్ ను సాధించిన టీంకు 125 కోట్ల నజరానాను ప్రకటించిన బీసీసీఐ బోర్డుకు ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా టి20 వరల్డ్ కప్ సాధించిన భారత జట్టును ఆహ్వానించి అభినందించిన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీకి టీం సభ్యులందరూ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ అభినందన కార్యక్రమంలో వాకింగ్ గ్రూప్ సభ్యులు కుంబర్తి ప్రభాకర్,దయానంద్, ఉప్పు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు,ఆర్టీసీ రాములు,అశోక్, పూజారి సోమయ్య గౌడ్,తండు అంజయ్య గౌడ్,పద్మ పాండురంగం, రుద్రారపు జగదీష్, దేవరుప్పుల ఆంజనేయులు, దేవరుప్పుల కుమారు, దేవరుప్పల బాలకృష్ణ, దేవరూప్పుల విజయ్ కుమార్,నరసింహులు, శేఖర్,మనోజ్ యాదవ్ నక్క రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రికెట్ టీం సభ్యులందరికీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పిడికిలెత్తి అభినందనలు తెలిపారు.

# శాంతి భద్రతల తో పాటు నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటాం..

## షాద్ నగర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పడిగల విజయ్ కుమార్..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ శాంతిభద్రతల పరిరక్షణ తోపాటు నేరాల నియంత్రణకు తనవంతు కృషి చేస్తానని షాద్ నగర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పడగల విజయ్ కుమార్ తెలిపారు.ఇటీవల విధి నిర్వహణలో ఇక్కడ కొత్తగా చేరిన సిఐను మీడియా నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు.మంగళవారం సిఐ విజయ్ కుమార్ ను కలిసి మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు.షాద్ నగర్ లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు.పట్టణ శివారు కాలనీలో రాత్రి సమయాల్లో పోలీస్ గస్తీ నిర్వహించి నేరాలను నియంత్రించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.పట్టణంలో ప్రధాన కూడలితోపాటు వివిధ కాలనీలో పెట్రోలింగ్ నిర్వహించడంతోపాటు అనుమానాస్పద స్థితిలో సంచరించే వ్యక్తులపై పటిష్టనిగా నిఘాను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.తనది 2007 బ్యాచ్ అని, శంషాబాద్ ఆర్.జి.ఐ, ఈఓడబ్లూ, రాయదుర్గం




మాదాపూర్,నేరెడ్ మెట్,వెల్దండ,నల్గొండ జిల్లా తిప్పర్తి, అదేవిధంగా సైబరాబాద్ లో స్పెషల్ బ్రాంచ్ (ఎస్.బి) ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించినట్టు తెలిపారు. శాంతిభద్రతల విషయంలో ప్రజలు ఎల్లవేళల తనను కలుసుకోవచ్చని సూచించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని ఇక్కడి నేరాలు పరిస్థితి ఇతర అంశాలను మీడియాను అడిగి తెలుసుకున్నారు. పోలీసు శాఖకు మీడియా సహకారం ఎల్లవేళలా అందించాలని అప్పుడే సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవడం సాధ్యపడుతుందని తెలిపారు.కళాశాలలో వద్ద గస్తీ నిర్వహించడంతోపాటు శివారు కాలనీలో ఈవ్ టీజింగ్,పలు ప్రాంతాల్లో గంజాయి అమ్మకాలు,అసాంఘిక కార్యకలాపాలపై గట్టి నిఘా ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. పట్టణంలో రాత్రి వేళలో దొంగతనాలు జరగకుండా ప్రత్యేక గస్తీ,పెట్రోలింగుని ఏర్పాటు చేస్తామని చెప్పారు.నేరాలకు సంబంధించిన విషయాలు ఏమైనా తెలిస్తే ప్రజలు నేరుగా తనను కలిసి చెప్పవచ్చని లేదా పోలీసు స్టేషన్ కు ఫోన్ చేసి వివరాలు చెప్పవచ్చని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిత్యం పోలీసులు కృషి చేస్తారని చెప్పారు. హైవే రోడ్డులో వ్యభిచారం,హిజ్రాల ఒత్తిడి,పట్టణములో బలవంతపు వసూళ్లు, మెయిన్ రోడ్డులో ఎక్స్ రోడ్డు నుండి ఏసీపి కార్యాలయం వరకు ట్రాఫిక్ సమస్యలు తదితర అంశాలపై చర్యలు తీసుకుంటానని సిఐ విజయ్ కుమార్ తెలిపారు.

# ఏకలవ్య ఎరుకల కార్పొరేషన్ చైర్మన్ గా బుడ్డ సత్యనారాయణను నియమించాలి..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):జులై 9,
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు .చిరుమర్తి శేఖర్ అన్నారు. బి.ఎన్.రెడ్డి.నగర్ ఎల్బీనగర్ నియోజక వర్గం లో మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ సంధర్భంగా శేఖర్మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుడ్డ సత్యనారాయణ సుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ పార్టీ లో గత 20.సం" గా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కాంగ్రెస్ జెండాను మోస్తూ పీ.సీ.సీ.అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు.ప్రజా సమస్యల పట్ల పూర్తి అవగాహన ఎరుకల సమస్యల పట్ల పోరాటం చేసిన నాయకుడు ఎల్బీనగర్ నియోజక వర్గంలో ఎంతో మంది పేదలకు ఇండ్ల స్థలాలు,రేషన్ కార్డ్ లు,పెన్షన్లు ఇప్పించిన నాయకుడు విద్యావంతుడు కాంగ్రెస్ పార్టీ పట్ల ఎంతో క్రమ శిక్షణ తో పని చేసే నాయకుడు బుడ్డ సత్యనారాయణ అని కొనియాడారు.బుడ్డ సత్యనారాయణ తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘంలో గత 15 సంవత్సరాలుగా పనిచేస్తూఈ రాష్ట్రం లో 33 జిల్లాలో ఎరుకల ప్రజల స్థితి గతులు తెలిసిన వారు కావున కార్పొరేషన్ చైర్మన్ అయితే ఎన్నో ఎరుకల కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా విద్యపరంగా అభివృద్ధి చెందుతారన్నారు.ఈ ప్రభుత్వానికి టిపివై ఎస్ రాష్ట్ర కమిటీ నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వనం గంగయ్య,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుచర్ల రమేష్,ఎస్టీ సెల్ వైస్ ఛైర్మన్ కోనేటి చిన్న నరసింహ, ధనంజయ,వీరేశం,గోపాల్, యాదయ్య,జాని పాల్గోన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి..

- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్..
- మండల తహసీల్దార్ కు బిజెపి కిసాన్ మోర్చారైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి..
- షాద్ నగర్ లో రాష్ట్ర ప్రభుత్వ తీరుపై బీజేపీ నాయకుల విమర్శలు..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీల పేరుతో కాలయాపన చేయడాన్ని బిజెపి కిసాన్ మోర్చా తీవ్రంగా నిరసిస్తున్నదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య,పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి విమర్శించారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ కిసాన్ మండల అధ్యక్షులు రామకృష్ణ యాదవ్ పట్టణ అధ్యక్షులు హరి భూషణ్ పటేల్ తదితరులు ఆధ్వర్యంలో ప్రభుత్వానికి మెమొరండం సమర్పించారు.ఈ కార్యక్రమానికి హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిలు మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇది యావత్ తెలంగాణలో రైతులను మోసం చేయడమేనని బిజెపి కిసాన్ మోర్చా భావిస్తున్నదని అన్నారు. ప్రధానంగా ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు పై బడినా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పేరుతో ఇచ్చిన హామీని నెరవేర్చలేక పోవడం దురదృష్టకరమనీ, మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా కాకుండా సబ్ కమిటీలు అభిప్రాయాల పేరుతో కాలయాపన చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

ఇక రెండు లక్షల రూపాయల వ్యవసాయ రుణ మాఫీ పథకం విషయంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 200 రోజులు గడుస్తున్నా ఈ ప్రభుత్వం ఇంకా రైతులను గందరగోళ పరుస్తూనే ఉందనీ రుణాలు మాఫీ కాని కారణంగా బ్యాంకుల్లో రైతులు అపరాదుల్లా తలవంచుకోవాల్సి వస్తున్నదని, ఇక కౌలు రైతులకు వ్యవసాయ కూలీలకు అందిస్తాం అన్న ఆర్థిక తోడ్పాటు విషయంలో ఈ ప్రభుత్వం ఇంకా నోరు మెదపకపోవడం దుర్మార్గం అన్నారు.

# పచ్చదనం పెంచేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి..

**ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత..**

**హరితహారం భాగంగా మొక్కలు నాటిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..**

**శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి..**





ప్రజావినికిడి,(శంషాబాద్):జూలై 9: పచ్చదనం పెంచేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లిలో మున్సిపల్ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ,గత ప్రభుత్వంలో కూడ శంషాబాద్ మండలంలో కొన్ని వందల మొక్కలు నాటడం జరిగిందని అన్నారు.ఇప్పుడున్న ప్రభుత్వం కూడ హరితహారం కార్యక్రమం ముందుకు సాగడం ఎంతో అదృష్టం అన్నారు. ప్రకృతి ప్రదర్శన కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ప్రకాష్ గౌడ్ కోరారు.ఈ హరితహారం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టవచ్చని అన్నారు. అదేవిధంగా వర్షాలు కూడా ఎక్కువ కురుస్తాయని అన్నారు.ఇలా మొక్కలు పెట్టి వదిలేయడమే కాకుండా మున్సిపల్ కార్మికులు మొక్కలకు నీటి సదుపాయాలు కూడ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# షాద్నగర్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన బిజెపి,బీజేవైఎం నాయకులు..

- షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలి..
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య..
- 20వ వార్డులోని అధ్వానంగా మారిన రోడ్లను నిర్మించాలి మరియు వీధిలైట్లను తక్షణమే ఏర్పాటు చేయాలి..
- బీజేవైఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి అందెల సందీప్ యాదవ్..

ప్రజావినికిడి,(షాద్ నగర్):

మంగళవారం రోజు షాద్ నగర్ మున్సిపల్ పరిధిలో బీజేవైఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి అందెల సందీప్ ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ప్యాట అశోక్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ షాద్ నగర్ బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కోరముని హరి భూషణ్ పటేల్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబాయ్య మాట్లాడుతూ షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని అన్ని కాలనీల లో వీధిలైట్లను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని దొంగల బెడద



లేకుండా ముఖ్య కూడలిలో అన్ని కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పూర్తిస్థాయిలో డ్రైనేజీలను నిర్మించాలని అన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిబీజేవైఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి అందెల సందీప్ యాదవ్ మాట్లాడుతూ,20 వ వార్డులోని పటేల్ రోడ్డుకి 60 లక్షలు రూపాయలు మంజూరు చేసినప్పటికీ ఇప్పటికీ రోడ్డు పనులు ప్రారంభించలేదని మండిపడ్డారు. అదేవిధంగా పటేల్ రోడ్ నుంచి గంజికి కనెక్ట్ అయ్యే అన్ని రోడ్లలో పూర్తిస్థాయిలో వీధిలైట్లు లేవని అన్నారు.పటేల్ రోడ్ లోని ప్రముఖ హనుమాన్ దేవాలయం పక్కన ఉన్నటువంటి ప్రైవేట్ వ్యక్తుల స్థలంలో దోమల వలన మలేరియా,డెంగ్యూ వ్యాధులు వ్యాపిస్తున్నఅప్పటికి మున్సిపల్ అధికారులు కళ్ళకు గంతలు కట్టుకున్నట్లు ప్రవర్తిస్తున్నారని అన్నారు.ఇట్టి సమస్యల పైన మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకొని డిమాండ్ చేశారు లేనిపక్షంలో త్వరలో మున్సిపల్ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా చెట్ల వెంకటేష్,మఠం రిషికేష్, మల్చలం మురళి,కాసోజు శివ, శ్యాంసుందర్, రామకృష్ణ యాదవ్, బాల్ రెడ్డి,సుబ్బు మరియు కా ల నీ వా స ు ల్లై న ట ు వ ం టి బిక్షపతి,గిరి, నవీన్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..

## హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



ప్రజావినికిడి,(మహబూబ్ నగర్): ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సమీక్ష సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తం కుమార్ రెడ్డి,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్,ఎంపీలు,జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# మహిళల రక్షణే ధ్యేయం

## :రాచకొండ సిపి డా:తరుణ్ జోషి...
## 15 రోజుల్లో 125 మంది పోకిరీలను పట్టుకున్న రాచకొండ షీ టీమ్స్








ప్రజావినికిడి,(ఎల్బీనగర్):

బాలికలను, మహిళలను వేధించే పోకిరీలను రాచకొండ షీ టీమ్స్ పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తి లేదని, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ డా.తరుణ్ జోషి, ఐపిఎస్ తెలిపారు.బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు,మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు,కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ షీ టీమ్స్ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని, బాలికలను, మహిళలను వెంబడించే వేధించే పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తూ, వారిని,వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నారని అన్నారు.రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్,షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు మంగళవారం రోజు రాచకొండ క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. రాచకొండ కమిషనరేట్ పరిదిలో మహిళలను, యువతులను వేదింపులకు గురిచేస్తున్న 125 (మేజర్స్-42, మైనర్స్-83) మందిని షీ టీమ్స్ పట్టుకున్నారు.వారికి ఎల్బి నగర్ సిపి క్యాంప్ ఆఫీస్ (ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆఫీసు) లో, కౌన్సిలర్స్ తో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు.

గత నెల తేదీ 16 నుండి 30 వరకు 168 పిర్యాదులు అందినాయని, రాచకొండ విమెన్ సేఫ్టీ వింగ్ డి.సి.పి,టి.ఉషా విశ్వనాథ్ తెలిపారు.ఫిర్యాదుల పై విచారణ చేపట్టి దర్యాప్తు పూర్తి చేశామన్నారు.

అందిన ఫిర్యాదులలో
ఫోన్ల ద్వారా వేదించినవి -29,
సోషల్ మీడియా యాప్ ద్వారా వేదించినవి- 41
నేరుగా వేదించినవి %- 98.
%వాటిలో క్రిమినల్ కేసులు-14,పెట్టి కేసులు-36,అలాగే 88 మందికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.

### ముఖ్యమైన కేసులు కొన్ని..

### ప్రేమ పేరుతో యువతిని మోసం చేసిన వ్యక్తి అరెస్టు:

కుషాయిగూడ లో నివాసం ఉంటున్న యువతికి నిందితునితో పరిచయం ఏర్పడింది. వారిరువురూ మధ్య స్నేహం ఏర్పడి అది ప్రేమగా మారింది. కొద్ది రోజుల తర్వాత ఆమెని పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆమెకు ఇష్టం లేకపోయినా బలవంతంగా పలుమార్లు శారీరకంగా అనుభవించాడు. బాదితురాలు గర్భం దాల్చడంతో అబార్షన్ చేయించాడు. తరువాత ఆమెతో పెళ్ళికి నిరాకరించి, వేరే యువతితో నిశ్చితార్థం చేసుకున్నాడు.దీంతో బాదితురాలు ఇట్టి విషయంపై షీ టీం కుషాయిగూడ వారిని సంప్రదించగా కుషాయిగూడ పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి జైలుకు పంపడమైనది.

### మైనర్ బాలికను ప్రేమించమంటూ వేదింపులకు గురిచేస్తున్న వ్యక్తి అరెస్టు :

హయాత్ నగర్ లో నివాసముండే బాలికకు,నిందితుడు ఇంస్టాగ్రామ్ ద్వారా పరిచయం ఐన వ్యక్తి గత మూడు సంవత్సరాలుగా ప్రేమించమని వెంటపడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. సదరు యువతి ఎంత చెప్పిన వినకుండా అలాగే వెంటపడేవాడు, అంతే కాకుండా అసభ్య పదజాలంతో ఆమెకు మెసేజ్‌లు పంపిస్తూ వేదిస్తున్నాడు. దీంతో విసిగిపోయిన యువతికి షీ టీమ్ కుషాయిగూడ ని సంప్రదించగ నిందితున్ని అదుపులోకి తీసుకొని జవహర్ నగర్ పోలీసు స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగింది.

### ప్రేమ పేరుతో వేధింపులకు గురిచేస్తున్న సహ ఉద్యోగి అరెస్టు:

నేరేడుమేట్ ప్రాంతంలో నివాసముండే యువతి ప్రైవేటు కంపెనీలో పనిచేస్తుంది.ఆమె తో పాటు పని చేసే సహ ఉద్యోగి ప్రేమించమని, అతనితో రావాలని వేదిస్తున్నాడు.ఆమెకు తెలియకుండా ఆమె ఫోటోలని తీసుకొని మార్ఫింగ్ చేసి,అతని ప్రేమను ఒప్పుకోవాలని, అతన్ని కలవాలని, లేకపోతే వాటిని తన కుటుంబ సభ్యులకు పంపిస్తాను అని బ్లాక్ మెయిల్ చేస్తున్నాడు. ఎంత చెప్పిన వినకపోవడంతో బాదితురాలు షీ టీమ్ కుషాయిగూడ ని సంప్రదించగా నిందితున్ని అదుపులోకి తీసుకొని నేరేడ్మెట్ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగింది.

### ఇంస్టాగ్రామ్ ద్వారా వేదిస్తున్న వ్యక్తులపైనా కేసు నమోదు:

ఇబ్రహీంపట్నంలో లో నివాసముండే యువతికి గుర్తు తెలియని వ్యక్తి ఇంస్టాగ్రామ్ ద్వారా ప్రేమించమని సందేశాలు పంపించాడు,సదరు యువతి ఒప్పుకోకపోవడంతో, ఫోటోలను మార్ఫింగ్ చేసి ఆన్లైన్లో పెడతానని, అంతేకాకుండా ఆమె కుటుంబ సభ్యులకు మరియు బందువులకు పంపుతానని బెదిరించాడు.ఇట్టి విషయంపై విసిగిపోయిన యువతి షీ టీమ్ ఇబ్రహీంపట్నం సంప్రదించగ, ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేయడమైనది.

కళాశాల విద్యార్థినులను వేదిస్తున్న పోకిరీల అరెస్టు

భువనగిరి బస్ స్టాండ్ లో ఈవ్ టీజింగ్ చేస్తున్నారని సమాచారం రావడంతో వెంటనే స్పందించిన షీ టీమ్ భువనగిరి అక్కడికి చేరుకొని ఈవ్ టీజింగ్ చేస్తున్న ఇద్దరు పోకిరీలను అదుపులోకి తీసుకొని వారిపైన భువనగిరి టౌన్ పిఎస్ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగింది.

### అవగాహన కార్యక్రమాలు :

గత నెల తేదీ 16 నుండి 30 వరకు షీ టీమ్స్ రాచకొండ మొత్తం 51 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, దాదాపు 6930 మందికి మహిళా చట్టాలు, వారి యొక్క హక్కులు మరియు నేరాల గురించి వివరించి అవగాహన కల్పించడం జరిగింది.

మెట్రో-రైల్ డెకాయ్ ఆపరేషన్స్: రాచకొండ షీ టీమ్స్ మెట్రో రైళ్లలో డెకాయ్ ఆపరేషన్సు నిర్వహించి,మహిళా కంపార్మెంట్‌లోకి వెళ్ళి ప్రయాణిస్తున్న (08) మంది పురుషులను పట్టుకుని మెట్రో స్టేషన్ అధికారుల ద్వారా ఫైన్ వేయించడం జరిగింది.

### డెకాయ్ ఆపరేషన్స్:

షీ టీమ్స్ రాచకొండ తమ పరిది ఏరియాలలో డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించి రోడ్డు మీద వెళుతున్న మహిళలను, ఆడపిల్లలను వేధీస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న 88 మంది పోకిరీలను అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేసి కౌన్సెలింగ్ చేయడం జరిగింది.

ఆడవారికి ఎదురయ్యే భౌతిక పరమైన మరియు సామాజిక మాద్యమాల ద్వారా జరిగే దాడులు,లైంగిక వేదింపులు, ప్రయాణ సమయాల్లో వేదింపులు వంటి ఇబ్బందుల నుంచి రక్షించేందుకు రాచకొండ షీ టీమ్ పోలీసులు ఇరవై నాలుగు గంటలూ అందుబాటులో ఉంటున్నారని పేర్కొన్నారు. పురుషులు,సాటి ఆడవారి పట్ల బాధ్యతగా,మర్యాదగా నడుచుకోవాలని, వారికి అండగా నిలవాలని,పలు రకాల అవసరాలతో ఇంటి నుంచి బయటకు వచ్చే స్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకూడదన్నారు. స్త్రీలను గౌరవించడం తమ వ్యక్తిత్వంలో భాగం కావాలని, ఆడవారిని ఇబ్బందులు పెట్టే వారిని ఉపేక్షించేది లేదని, అటువంటి వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలు వేదింపులకు గురి అయినప్పుడు వెంటనే షీ టీమ్స్ ని,రాచకొండ వాట్సప్ యాప్ నెంబర్ 8712662111 ద్వారా లేదా ప్రాంత షీ టీమ్ అధికారుల నంబర్లు
భువనగిరి ఏరియా 8712662598,
చౌటుప్పల్ ఏరియా - 8712662599,
ఇబ్రహీంపట్నం ఏరియా -8712662600,
కుషాయిగూడ ఏరియా -8712662601,
ఎల్బీనగర్ ఏరియా -8712662602,
మల్కాజ్గిరి ఏరియా 8712662603 వనస్థలిపురం ఏరియా -8712662604 లకు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు.

విమెన్ సేఫ్టీ వింగ్ డి.సి.పి శ్రీమతి టి. ఉషా విశ్వనాథ్,ఏసిపి వెంకటేశం,అడ్మిన్ ఎస్ఐ రాజు షీ టీమ్స్ సిబ్బంది,కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

---

## హాకీ డెవలప్మెంట్ క్యాంపు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..




**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ నిర్వయించిన ఇన్లైన్ హాకీ డెవలప్మెంట్ క్యాంపు ముగింపు కార్యక్రమంలో ముఖ్య ఆదితిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,రింక్ గ్రౌండ్ కి కావలిసిన సదుపాయాలు ఒక సంవత్సరంలో పూర్తిచేస్తాను అన్ని చెప్పారు.అలాగే ఇట్టి గ్రౌండ్ నందు ఆడిన క్రీడాకారులు ఇతర దేశాల్లో కూడా అడడానికి సెలెక్ట్ కావడం జరిగింది అని తెలిపారు.నిజంగా గర్వించదగ్గ విషయం అని తెలిపారు.8 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల వయస్సు ఉన్న వారికి ఇట్టి గ్రౌండ్ అందుబాటులో ఉంటుంది అని తెలిపారు.అలాగే నియోజకవర్గ పరిధిలోని మరో అయిదు గ్రౌండ్స్ కూడా అతి త్వరలో అందుబాటులోకీ తీసుకొనిరావడం జరుగుతుంది అని తెలిపారు.దానిలో భాగంగా గతంలో ఫేస్.4 నందు గ్రౌండ్ పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.రాబోయే రోజుల్లో నాగార్జున గ్రౌండ్,డి.పీ.ఎస్.స్కూల్ పక్కన ఉన్న గ్రౌండ్,శివాజీ గ్రౌండ్,గాయత్రీ గ్రౌండ్,ఎస్.కె.డి.నగర్ గ్రౌండ్ నందు పనులు ప్రారంభించడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న పార్కులు,స్విమ్మింగ్ పూల్స్ మరెక్కడ లేవని తెలిపారు.తరువాత వరల్డ్ స్కేటింగ్ గేమ్స్ కు ఇండియా టీమ్ కు ఎంపికైన తెలంగాణ హాకీ స్కాటర్స్ టంగాటూరి నందిత,సీనియర్ విమెన్ కావ్య,గోల్ కీపర్ జూనియర్ గర్ల్స్ ఎస్ తేజస్విని,జూనియర్ గర్ల్స్ మోహిత్ ప్రణవ్,జూనియర్ బాయ్స్ కొండ శ్రీపత్ జూనియర్ బాయ్స్ సాయి చంద్ర గోలి,జూనియర్ బాయ్స్ సన్మానించడం జరిగింది.అనంతరం రోలర్ స్కైటింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజగోపాల్ ,సెక్రటరీ రామకృష్ణ,అర్జున అవార్డీ అనూప్,నేషనల్ కోచ్ సత్యం,వనస్థలిపురం రింక్ కోచ్ శ్రీనివాస్,ఇండియన్ టీమ్ కోచ్ నికోల ని సన్మానించడం జరిగింది.

---

## నేనొక్కడినే చేస్తానని చెప్పడం లేదు... కాంగ్రెస్ నేతల సహకారం తీసుకుంటాను!: బండి సంజయ్

కరీంనగర్ **జూలై 09, ప్రజావినికిడి:**
నియోజకవర్గ అభివృద్ధి తానొక్కడినే చేస్తానని చెప్పడం లేదని... కాంగ్రెస్ నేతలు, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మంత్రి పొన్నం ప్రభాకర్, తన లోక్ సభ నియోజకవర్గంలోని అందరు ఎమ్మెల్యేల సహకారంతో ముందుకు సాగుతానని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఎన్నికలు పూర్తయ్యాయని... రాజకీయ విమర్శలు చేసుకునే సమయం అయిపోయిందన్నారు. వేములవాడ నియోజకవర్గంలో తనను గెలిపించినందుకు ఆయన కృతజ్ఞత సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అందరి సహకారంతోనే అభివృద్ధి పనులు సాధ్యమవుతాయన్నారు.

తాను కేవలం పేరు కోసం పాకులాడే వ్యక్తిని కాదన్నారు. ఇప్పుడు రాజకీయాలు చేయవద్దని... రాష్ట్రమైనా, కేంద్రమైనా ఇప్పుడు అభివృద్ధి గురించి



మాత్రమే ఆలోచించాలని సూచించారు. ఏ పదవి వచ్చినా తనకు గర్వం, అహంకారం ఉండవన్నారు. తనకు వచ్చిన పదవిని ఒక గొప్ప బాధ్యతగా తాను భావిస్తానన్నారు. కొండగట్టును, వేములవాడను కచ్చితంగా అభివృద్ధి చేస్తానన్నారు.కొండగట్టు అంజన్న, వేములవాడ రాజన్న... వీరు కోరిన కోర్కెలు తీర్చే దేవుళ్లని... పక్క రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడకు వస్తారని పేర్కొన్నారు. ఆలయం అభివృద్ధికి కేంద్రమంత్రి హామీ ఇచ్చారన్నారు. తాను ఎప్పుడూ పేరు కోసం పాకులాడే వ్యక్తిని కాదన్నారు. ఇతర పార్టీల సహకారం కూడా తీసుకుంటానని.. కానీ తానొక్కడినే చేస్తానని ఎప్పుడూ చెప్పడం లేదన్నారు.

మనం చేసిన పనిని ప్రజలు గుర్తించాలని మంత్రి అన్నారు. తాను ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని వచ్చిన వ్యక్తినన్నారు. అన్ని పార్టీల నాయకులకు ఓ విజ్ఞప్తి చేస్తున్నానని... అందరం కలిసి ఉందామని, కలిసే ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో, కేంద్రంలో అధికారం కోసమో... ఎన్నికల్లో గెలవడం కోసమో... అధినాయకత్వం మన్నన పొందేందుకో... మనం పని చేయకూడదన్నారు. మనల్ని గెలిపించిన ప్రజలకు మనం సేవ చేయాలన్నారు.

## ఈకేవైసీకీ తుది గడువు లేదు :కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్

**జూలై 09, ప్రజావినికిడి :**
గ్యాస్ వినియోగదారుల ఈకేవైసీ గడువు, ఇతర అంశాలపై కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ పూరి మంగళవారం స్పష్టతనిచ్చారు. కొన్ని నెలలుగా గ్యాస్ కంపెనీలు ఈకేవైసీని చేపడుతున్నాయి. గ్యాస్ ఏజెన్సీల వద్ద మాత్రమే ఈకేవైసీ నమోదు చేయాలని కొన్ని కంపెనీలు పట్టుబడుతున్నాయంటూ కేరళ శాసన సభ ప్రతిపక్ష నేత వీడీ సతీశన్ కేంద్రమంత్రికి లేఖ రాశారు. ఈ లేఖపై కేంద్రమంత్రి స్పందించారు. బోగస్ కస్టమర్లను తొలగించేందుకే చమురు మార్కెటింగ్ సంస్థలు ఈకేవైసీ ఆధార్ అథెంటికేషన్ ప్రక్రియను చేపడుతున్నాయని తెలిపారు. గత ఎనిమిది నెలలుగా ఇది కొనసాగుతోందన్నారు. ఎల్పీజీ డెలివరీ సిబ్బంది గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేసే సమయంలోనే కస్టమర్ల వివరాలను వెరిఫై చేస్తారని తెలిపారు. వారి మొబైల్ ఫోన్లలోని యాప్‌తో వినియోగదారుల ఆధార్ వివరాలను నమోదు చేసుకొని ఈ ప్రక్రియను పూర్తి చేస్తారని తెలిపారు. అలాగే, కస్టమర్లు తమ సౌలభ్యం మేరకు దగ్గరలోని డిస్ట్రిబ్యూటర్ షోరూంకు వెళ్లి కూడా ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చునని తెలిపారు. అలాగే, చమురు మార్కెటింగ్ సంస్థల యాప్స్‌ను ఇన్‌స్టాల్ చేసుకొని సొంతంగా కేవైసీని అప్ డేట్ చేసుకోవచ్చని వివరించారు.కేవైసీ ప్రక్రియను పూర్తి చేసేందుకు ఎలాంటి తుది గడువు లేదని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. చమురు సంస్థలు లేదా కేంద్ర ప్రభుత్వం ఎలాంటి తుది గడువు విధించలేదన్నారు. ఎల్పీజీ ఏజెన్సీలలోనే ఈకేవైసీని పూర్తి చేయాలనే కచ్చితమైన నిబంధన ఏదీ లేదన్నారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక





# ఫస్ట్ సినిమాతో ఫుల్ క్రేజ్

తెలుగు సినీ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన మొదటి మూవీ తోనే సూపర్ సక్సెస్‌ను, అద్భుతమైన క్రేజీ ను సంపాదించుకున్న అతి కొద్ది మంది ముద్దు గుమ్మలలో పొడుగు కాళ్ళ సుందరి ఫరియ అబ్దుల్లా ఒకరు. ఈమె జాతి రత్నాలు అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయింది. ఈ మూవీ మంచి విజయం అందుకోవడం ఇందులో ఈమె చిట్టి పాత్రలో నటించి తన అద్భుతమైన కామెడీ టైమింగ్ తో ప్రేక్షకులను నవ్వించడంతో ఈ సినిమా ద్వారా ఈమెకు మంచి గుర్తింపు లభించింది. ఇక ఆ తర్వాత ఈమెకు సినిమాలలో అవకాశాలు భారీగా పెరిగాయి. ఇక సినిమాలలో హీరోయిన్ అవకాశాలు మాత్రమే కాకుండా ఈమెకు ఐటెం పాత్రలలో కూడా అవకాశాలు రావడం మొదలు అయింది. అందులో భాగంగా ఈమె నాగార్జున , నాగచైతన్య హీరోలుగా రూపొందిన బంగార్రాజు సినిమాలో ఒక ఐటమ్ సాంగ్ లో కూడా నటించి తన డాన్స్ తో , అందాలతో ప్రేక్షకులను కట్టిపడేసింది. అలాగే రవితేజ హీరో గా రూపొందిన రావణాసుర సినిమాలో ఈమె ఒక చిన్న పాత్రలో నటించింది. ఇక ఈమె ఇప్పటికే కెరియర్ ను మొదలు పెట్టి కొద్ది కాలమే అవుతున్న అంతలోనే హీరోయిన్ గాను , కీలకపాత్రలోనూ , ఐటమ్ సాంగ్ లలో కూడా నటించింది. కాకపోతే ఈమెకు జాతి రత్నాలు సినిమాతో వచ్చిన విజయం , గుర్తింపు మాత్రం వేరే సినిమాతో కూడా రాలేదు. కొన్ని రోజుల క్రితమే ఈమె అల్లరి నరేష్ హీరోగా రూపొందిన ఆ ఒక్కటి అడక్కు అనే సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఈ సినిమాతో అయిన ఈ ముద్దుగుమ్మకు సాలిడ్ విజయం అందుతుందేమో అని చాలా మంది అనుకున్నారు. కాకపోతే ఈ సినిమా కూడా ఈమెకు నిరాశనే మిగిల్చింది. మరి రాబోయే రోజుల్లో ఈ ముద్దు గుమ్మ మంచి విజయాలను అందుకొని ఫామ్ లోకి వస్తుందేమో చూడాలి.





# ప్రభాస్ స్పిరిట్ కోసం హాలీవుడ్ విలన్?


ప్రభాస్ 'కల్కి 2898ఏడీ' స్పీడ్ మామూలుగా లేదు. ఇప్పటికే వెయ్యికోట్ల మార్క్‌కు చేరవగా వచ్చేసింది. మరి ఈ వేగానికి బ్రేక్ ఎక్కడ పడుతుందో ఇప్పుడైతే ఎవరికీ క్లారిటీ లేదు. ఈ ప్రయాణంలో ఎన్ని రికార్డులు బద్దలవుతాయో కూడా చెప్పలేం. ఇప్పటికే పాన్ ఇండియా సూపర్‌స్టార్‌గా ఎదిగిన ప్రభాస్, 'కల్కి 2898ఏడీ' దెబ్బకి పాన్‌వరల్డ్ సూపర్‌స్టార్‌గా మారారని పలువురు అభిప్రాయపడుతున్నారు. అందుకేనేమో దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా తన 'స్పిరిట్' సినిమాను పాన్ వరల్డ్ స్థాయిలో తెరకెక్కించేందుకు సన్నాహాలు మొదలుపెట్టారు. ఈ సినిమా బడ్జెట్ మూడొందల కోట్ల పైనే అని తెలుస్తున్నది. టి.సిరీస్, భద్రకాళి ప్రొడక్షన్స్ కలిసి నిర్మించనున్న ఈ పాన్ వరల్డ్ సినిమాలో విలన్‌గా హాలీవుడ్ స్టార్ విలన్ లీ డాంగ్ సిక్‌ని తీసుకునేదుకు నిర్ణయించారట. అప్పుడే ఆయనతో సంప్రదింపులు కూడా మొదలయ్యాయని సమాచారం. ట్రైన్ టూ బూసాన్, మార్వెల్ సిరీస్ ఎటర్నల్ సినిమాల ద్వారా ఈ సౌత్ కొరియన్ యాక్టర్ ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమా కథ ఇంటర్నేషనల్ స్థాయిలో ఉంటుందట. అందుకే హాలీవుడ్ నటులపై దృష్టిసారించారు సందీప్‌రెడ్డి వంగా. ఇందులో ప్రభాస్ రెండు భిన్న కోణాల్లో కనిపిస్తారట. అందులో ఒకటి రఫ్ అండ్ రగ్గడ్‌గా ఉంటే.. రెండోది ట్కస్టైలిష్‌గా ఉంటుందట. ఇందులో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్‌ఆఫీసర్‌గా కనిపిస్తారని గతంలో సందీప్‌రెడ్డి చెప్పారు. మరి ఈ రెండు గెటప్పుల్లో పోలీస్ గెటప్ దేనిదో తెలియాల్సివుంది. ఇందులో ప్రభాస్‌ది డ్యూయెల్ రోలా? లేక ఒకే పాత్రలో రెండు పార్శ్యాలుంటాయా? అనే విషయంలో కూడా క్లారిటీ రావాల్సివుంది. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుపుకుంటున్న ఈ సినిమా ఈ ఏడాది చివర్లో సెట్స్‌కి వెళ్లే అవకాశం ఉంది.

# మరో తెలుగు సినిమాకు దుల్కర్ సైన్

చిత్తం శివుడిపై.. భక్తి చెప్పులపై అంటూ తెలుగులో అద్భుతమైన సామెత ఒకటి ఉంది కదా..! ఇప్పుడు దుల్కర్ సల్మాన్‌ను చూస్తుంటే ఇదే అనిపిస్తుంది. ఆయన చేస్తున్నది మలయాళ లే అయినా..ఫోకస్ అంతా మన ఇండస్ట్రీపైనే ఉంది. తాజాగా మరో తెలుగు కు దుల్కర్ సైన్ చేసారని తెలుస్తుంది. మరి ఇంతకీ ఏంటా ..? దానికి దర్శకుడెవరు..? లు బాగుంటే చాలు.. ఆయన తమిళం నుంచి వచ్చాడా.. మలయాళం నుంచి వచ్చాడా అనేది అస్సలు చూడరు తెలుగు ఆడియన్స్. చిత్తం శివుడిపై.. భక్తి చెప్పులపై అంటూ తెలుగులో అద్భుతమైన సామెత ఒకటి ఉంది కదా..! ఇప్పుడు దుల్కర్ సల్మాన్‌ను చూస్తుంటే ఇదే అనిపిస్తుంది. ఆయన చేస్తున్నది మలయాళ లే అయినా.. ఫోకస్ అంతా మన ఇండస్ట్రీపైనే ఉంది. తాజాగా మరో తెలుగు కు దుల్కర్ సైన్ చేసారని తెలుస్తుంది. మరి ఇంతకీ ఏంటా ..? దానికి దర్శకుడెవరు..? లు బాగుంటే చాలు.. ఆయన తమిళం నుంచి వచ్చాడా.. మలయాళం నుంచి వచ్చాడా అనేది అస్సలు చూడరు తెలుగు ఆడియన్స్. అందుకే అప్పుడు సిద్ధార్థ్ అయినా.. ఇప్పుడు దుల్కర్ సల్మాన్ అయినా తెలుగులో ఇంతమంచి మార్కెట్ సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో దుల్కర్ డిమాండ్ రోజురోజుకీ పెరుగుతుంది. మహానటి, సీతా రామం లతో తెలుగు హీరో అయిపోయారు దుల్కర్ సల్మాన్. ప్రస్తుతం ఈయనతో స్ట్రెయిట్ లు చేయడానికి మన నిర్మాతలు పోటీ పడుతున్నారు. సితార ఎంటర్‌టైన్మెంట్స్‌లో ఇప్పటికే లక్కీ భాస్కర్ చేస్తున్నారు దుల్కర్. ఆగస్ట్‌లోనే ఈ చిత్రం విడుదల కానుంది. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ కు వెంకీ అట్లూరీ దర్శకుడు. ఒకప్పుడు ఏడాదికి మూడు నాలుగు లు చేసిన దుల్కర్ సల్మాన్.. ఇప్పుడు మాత్రం స్పీడ్ తగ్గించేసారు. కేవలం ఏడాదికి ఒక్క మాత్రమే చేస్తున్నారు. పైగా ఈయన ఫోకస్ అంతా ఇప్పుడు తెలుగు ఇండస్ట్రీపైనే ఉంది. లక్కీ భాస్కర్ మినహా మరే కు సైన్ చేయలేదు దుల్కర్. సెల్వమణి సెల్వరాజ్ అనే దర్శకుడితో మాత్రం కథా చర్చలు జరుగుతున్నాయి.

# బరిలో ఏకంగా అంతమంది?

తెలుగు సినీ పరిశ్రమలో మంచి గుర్తింపు కలిగిన హీరో లలో విక్టరీవెంకటేష్ ఒకరు. వెంకటేష్ ఇప్పటికి అనేక విజయవంతమైన సినిమాలలో హీరో గా నటించాడు. కానీ ఈ మధ్య కాలంలో మాత్రం వెంకటేష్ దగ్గర నుండి సరైన విజయం రాలేదు.మధ్యలో ఈయన నటించిన నారప్ప , దృశ్యం 2 మూవీ లకు ప్రేక్షకుల నుండి , విమర్శకుల నుండి మంచి ప్రశంసలు దక్కినప్పటికీ ఈ సినిమాలు థియేటర్ లలో కాకుండా నేరుగా ఓ టి టి లో విడుదల అయ్యాయి. ఇక ఈ సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా వెంకటేష్ "సైంధవ్" అనే మూవీ తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ మూవీ లో శ్రద్ధ శ్రీ నాథ్ హీరోయిన్ గా నటించగా ... శైలేష్ కొలను ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. ఈ మూవీ విడుదలకు ముందు ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. కానీ విడుదల అయిన తర్వాత మాత్రం ఈ సినిమా ప్రేక్షకులను అంచనాలను అందుకోవడంలో విఫలం అయింది. దానితో వెంకీ కి ఈ సంవత్సరం సంక్రాంతి కి నిరాశనే మిగిలింది. ఇక ఈ సంవత్సరం సంక్రాంతి కి బాక్స్ ఆఫీస్ దగ్గర విజయాన్ని అందుకోలేకపోయినా వెంకటేష్ వచ్చే సంవత్సరం సంక్రాంతి కోసం ఇప్పటి నుండే కసరత్తు మొదలు పెట్టాడు. ప్రస్తుతం వెంకటేష్, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాలో హీరో గా నటిస్తున్నాడు. ఈ మూవీని వచ్చే సంవత్సరం సంక్రాంతి కానుకగా విడుదల చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఇకపోతే వచ్చే సంవత్సరం సంక్రాంతికి చాలా మంది సినిమాలు విడుదల కాబోతున్నాయి. అందులో మెగాస్టార్చిరంజీవి హీరోగా రూపొందుతున్న విశ్వంభర మూవీ ఒకటి. అలాగే మరికొన్ని సినిమాలు కూడా అప్పటికి సంక్రాంతి రేసులోకి వస్తాయి. మరి వాటిని తట్టుకొని ఈ సారి వెంకీ ముందు వరసలో నిలబడతాడేమో చూడాలి.







# స్టార్ హీరోయిన్ అవ్వాలంటే..

ఇండస్ట్రీలో క్యాస్టింగ్ కౌచ్, బాడీ షేమింగ్ ఉందా ఇదే విషయంపై ఎప్పుడు చర్చ జరుగుతూ ఉంది అయితే ఒకప్పుడు ఇలాంటి విషయాలపై ఎవరూ నోరు విప్పే వారు కాదు.కానీ ఈ మధ్యకాలంలో మాత్రం సోషల్ మీడియా కారణంగా ఇక ఎంతోమంది స్టార్స్ సైతం ఇండస్ట్రీలో ఉన్న క్యాస్టింగ్ కౌచ్ గురించి తమ అభిప్రాయాలను చెప్పేస్తూ ఉన్నారు. ఎంతో మంది నటీమణులు తమకు కెరియర్ తొలినాళ్లలో ఎవరైనా చేదు అనుభవాల గురించి నిర్భయంగా ఎన్నో నిజాలను బయటపెట్టేస్తూ ఉన్నారు అన్న విషయం తెలిసిందే. సాధారణంగా సినిమా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన సమయంలో అవకాశాలు రావాలంటే ఇక పక్కలోకి వెళ్లాల్సిందే అని అంటూ ఉంటారు. ఇంకొన్నిసార్లు అవకాశాలు రావాలంటే చిన్న చిన్న డ్రెస్సులు వేసుకొని అందాల ఆరబోత చేయాల్సిందే అని చెబుతూ ఉంటారు. అయితే చాలామంది హీరోయిన్లు ఇలా అందాల ఆడబోత చేయలేక ఎన్నో ఛాన్సులు మిస్ చేసుకున్న సందర్భాలు కూడా ఉంటాయి. ఇలాంటివి ఆయా హీరోయిన్లు చెప్పినప్పుడు అందరికీ నిజాలు తెలుస్తూ ఉంటాయి. ఇక ఈటీవలే బాలీవుడ్ స్టార్ హీరోయిన్ మనీషా కోయిరాల కూడా ఇలాంటి ఒక షాకింగ్ విషయాన్ని సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకుంది. తన కెరియర్ ఆరంభంలో ఒక ఫోటోగ్రాఫర్ తనతో అనుచితంగా ప్రవర్తించాడు అంటూ స్టార్ హీరోయిన్ మనీషా కోయిరాల ఒక ఇంటర్వ్యూలో వెల్లడించింది. ఓ ఫోటోషూట్ కు వెళ్లాను అక్కడ ప్రముఖ ఫోటోగ్రాఫర్ నా దగ్గరికి వచ్చి టూ పీస్ బికినీ తెచ్చుకొని వేసుకోమన్నాడు అవి ధరిస్తేనే స్టార్ అవుతావు అంటూ చెప్పాడు. అయితే ఇవి కేవలం ఈత కొట్టేటప్పుడు తప్ప సినిమాలో అస్సలు వేసుకొని అని అతని మొఖం మీద చెప్పేశాను. అయితే తాను స్టార్ గా ఎదిగిన తర్వాత అతనే మళ్లీ నా ఫోటోలు తీశాడు అంటూ చెప్పుకొచ్చింది మనీషా కొయిరాలా.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613